# మమకారం

శ్రీమతి పఠానేని శ్రీశైలభ్రమరాంబ.

(గతసంచిక తరువాయి)

ఈ మాటలన్నీ వింటూంటే కళ్లూ, ముఖం, నందం తో, చిలిపితనంతో అల్లరిగా మెరుస్తున్నాయి కమలకి_కమలను గట్టిగా గుండెలకుహత్తుకుని 'కమలా ! ఆ అబ్బాయి నాకెంతో నచ్చాడు. నువ్వు ఊఁ, అంటే...' అంటూ సీతమ్మ కమల కళ్లల్లోకి చూసింది ఏమంటుందోనని.

'కమల కళ్ళు మిలమిలా మెరిసిపోయాయి.అమ్మయ్య! నీకు నచ్చినట్లేనా?? నువ్వు పూర్తిగా ఒప్పుకున్నావన్న మాటేనా? అందుకనే ఎంతో భయపడి నిన్నటినుంచీ నీ దగ్గరకు రాలేదు. నువ్వేమంటావోనని ఎంతో హడలి నసుకున్నావు.' అంటూ కమల సీతమ్మ పీకకి రెండు చేతులూ చుట్టేసి గారంగా ఆవిడ కళ్ళల్లోకి కొంటెగా చూచింది.

'కమలా ! నువ్వు చెప్పేదేమిటో సరిగ్గా నాకు తెలీడంలేదు. నే నింకా ఆతన్ని పెళ్ళాడ్తావా? అని నిన్ను అడగాలనే అనుకొంటున్నా - మీ రిద్దరూ అప్పుడే మాట్లాడుకొన్నారా ఏమిటి ?

'మరి అందుకనేకదూ మేమిద్దరం కూడా వచ్చేశారు నీదగ్గరకి. నాకు నచ్చినా మరి నీకు నచ్చొద్దూ? నువ్వు ప్రత్యేకంగా చూసి ప్యాస్ చెయ్యాలనే ఆతణ్ణి ఒక్కణ్ణే పంపించా_నువ్వు ఒప్పుకోకపోతే నాకూ తృప్తి లేదుగా _ ఇంతకీ నీకు నచ్చాడా? మంచివాణ్ణి ఎన్నుకొన్నానా? మరి ఇప్పుడింక మీ కమల పెళ్లాడవచ్చా? ఏం?' అంటూ పళిదానిలా అయిదేళ్ళపిల్లలా ఆనందంతో అడిగింది కమల__

ఒక్కసారిగా సీతమ్మ సంతోషంతో ఉక్కిరిబిక్కిరై కమలను ప్రేమతో ఒళ్ళో కూర్చోబెటుకు ఆనందంతో 'అమ్మా! ఆతడుకూడా ఎక్కడున్నాడు యిప్పుడు? వెళ్ళిపోయాడా గుంటూరు?' అంది నవ్వుతూ సీతమ్మ.

'ఏ సంగతి మళ్ళీ నేను వచ్చి చెప్పేవరకూ పార్కులో యుంటానన్నా రమ్మా' అంది చిలిపిగా___

'అవపోయే దంపతులకి అడ్డేముందమ్మా! వెళ్ళు నువ్వు వెళ్ళి త్వరగా ఆతన్ని తీసుకురా! అల్లా అమర్యాదగా ఆతణ్ణి ఒక్కణ్ణే అక్కడ వుండమనడం తప్పు కాదూ?

'మరింక నువ్వేమీ అడ్డుపెట్టవుకదూ?' అంటూ నవ్వేసింది కమల.

'అమ్మ దొంగా ? ఎంత ప్లాను వేశావు చిట్టితల్లీ! బంగారంలాంటి కుర్రాడు ఏ అదృష్టం కొద్దీ లభించా



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

"మనుషులు_మమతలు" లో

జగ్గయ్య-సావిత్రి.

డని ఎంతో పొంగిపోతున్నా-వెళ్ళి త్వరగా తీసుకురా ఇంటికి' అని పంపించింది కనులని__

'తన చిన్నారి కమల అన్న మాటలు చేసితీరుతోంది. తనమాట నిలబెట్టుకుంది నాకు నచ్చకపోతే తాను పెళ్ళాడనంది. తనకు చూపించి తాను యిష్టపడ్డ వరుణ్ణే తన కమల చేసుకొంటోంది. నా కమల చాలా అదృష్టవంతురాలు-నా చిలిపి కమలకి నా చిన్నతల్లికి నామీద ఎంత అభిమానం?' అంటూ మనసులో మురిసిపోతూ వంట చేసుకొంటోంది సీతమ్మ.

అంతలో మూర్తి కమల వచ్చారు_ఆ రాత్రి వారిద్దరికీ భోజనం పెట్టి కమలవాళ్ళు ఇంగ్లీషులో మాట్లాడుకొంటూంటే మురిసిపోయింది సీతమ్మ. ఆ రాత్రే తను వాళ్లిద్దర్నీ పెళ్ళివిషయాల్ని గురించి అడిగింది. రిజిష్టర్ మేరేజ్ చేసుకుంటామన్నారు అందుకు సీతమ్మ అంగీకరించక పోయే సరికి ఏదో సింపిల్‌గా తతంగం ఎక్కువలేకుండా జరిపించమన్నారు. పెళ్ళితంతు _ మర్నాడు ప్రొద్దున్నే. ఇంక తమకు శెలవులేదని వెళ్ళిపోయారిద్దరూ.

సీతమ్మ ఇంట్లో పెండ్లి పనులుచేసుకుని, శుభలేకలు పంపించి ఎడతెరపిలేకుండా పనులుచేయించేస్తోంది. చకచకా ముహూర్తం వారంరోజులు కంటె వ్యవధిలేకపోవడంచేత.

పెళ్ళికి పెళ్ళివారందరూ వచ్చేశారు. చివరకు పెళ్లికొడుకు కూడా వచ్చేశాడు ప్రొద్దున్న పదిగంటలకి _ ఆ రాత్రే పెళ్ళి ముహూర్తం_కమల మాత్రం రాలేదు. సీతమ్మకాలు కాలిన పిల్లిలా తిరుగుతోంది. పెళ్ళికొడుకు వచ్చింది మొదలు పిచ్చులు, వెర్రులు ఎత్తినట్లు తిరుగుతోందే కాని మనసు మనసులో లేదు. ఆఖరుకి ఈ పెండ్లి అవుతుందా? అవదా? అనే సంకోచం కూడా బయల్దేరింది సీతమ్మకి కమల మనస్సు నిలకడలేనిది గాలిదుమారానికి ఎగిరే ఎండుటాకుకైనా స్థిరంవుంటుందేమోనికా, కమల హృదయంమాత్రం క్షణానికో విధంగా మారిపోతుంది. మళ్ళీ కమలకి పెళ్ళిచేసుకోవాలనే అభిలాషపోయి మెదలకుండా గుంటూరులోనే కూర్చుందా? లేకపోతే వచ్చే త్రోవలో ఏదైనా ప్రమాదంరా లేదు కదా? పెళ్ళివారంతా మధ్యాహ్నం భోజనాలకుకూడా వచ్చేశారు. కాని కమల మాత్రం ఇంకారాలేదు. ఆఖరుకి సీతమ్మ అదుర్దా ఆపుకోలేక తిన్నగా పెళ్ళికొడుకు దగ్గరకెళ్ళి 'నాయనా! మా కమల అసలు బయల్దేరిందా? లేదా? ఇంకా ఎందుకురాలేదు? అంటూ కళ్ళ నీళ్ళ పర్యంతం తెచ్చుకు అడిగింది.

'ఇంకో గంటలో తప్పక వచ్చేస్తుంది. మీరేమీ ఖంగారు పడకండి' అని నిశ్చలంగా, ధైర్యంగా చెప్పాడు అతడు.

అయినా సీతమ్మ మనస్సులో శతవిధాలా ఆలోచనలతో సతమతమైపోతోంది, వీధ గుమ్మంలోనే





రాజలక్ష్మీ ప్రొడక్షన్స్‌వార

"వీరాభిమన్యు"లో

శోభన్ బాబు_కాంచన.

కూర్చుని ఎదురు చూస్తోంది. బండివచ్చే సరికల్లా గభీ మని గుమ్మందిగి వెళ్లడం, ఎవరో పెండ్లికి వచ్చిన బంధువులు దిగడం, పెళ్ళికూతురుకోసం ఎవరినైనా పంపిస్తూంటే, ఆవెళ్ళేవారిని త్రోవలోనే ఆపి ఇంక పూరగానే వచ్చేస్తుంది. కమలకోసం మీ రెవ్వరూ వెళ్ళొద్దని తిరగ్గొట్టేశేవాడు పెళ్లికొడుకు—

సరిగ్గా సాయంత్రం నాల్గయ్యేసరికి కమల ఆమె స్నేహితురాండ్ర పదిమంది కల్సి టాక్సీమీద దిగారు. కమల వచ్చీరాగానే సీతమ్మ నడుంను రెండుచేతులూ చుట్టేసి గట్టిగాపట్టుకు 'నామీద చాలాకోపం వచ్చింది కదూ? ఏదీ! నామీదకోపం పోయిందా? ప్రొద్దున్నే గన్కునేవస్తే ఇంక నువ్వు పెళ్ళికూతుర్ని చెయ్యాలనీ, అప్పటినుంచీ పీటలమీద కూర్చోవాలనీ, అల్లాంటి తటంగాలన్నీ జరిపిస్తావని ఇప్పటివరకూ రాలేదంతే' అంది.

'నువ్వింతవరకూ రాకపోయే సరికి నేనెంతఖంగారు పడ్డానో తెలుసా?' అంది కొంచెంకోపంగా_సీతమ్మ.

'నువ్వుఖంగారు పడ్తావని, నాకేదో ఆపద, ప్రమాదం వచ్చిందని అధైర్యపడి ఇంక దుఃఖపడ్తావనే, ఆ పెళ్ళికొడుకుతో చెప్పి మరీ పంపించా - నీ మనస్సు నొప్పించినందుకు నన్ను క్షమించమ్మా' అని సీతమ్మ గారికి పాదాభివందనం చేసింది కమల.

కమలను రెక్కలు పట్టుకులేవదీసి ఆ చిరునవ్వు ముఖం చూసే సరికి సీతమ్మకోపం అంతా హుష్ మని ఎగిరి చక్కాపోయి, కమల మీది ప్రేమతో ఆవిడ మనస్సు ఐస్‌లా కరిగిపోయి ఆనందంతో కమలను ఇంట్లోకి తీసుకెళ్ళింది.

కమలకి తనే తలంటి నీళ్ళుపోసి, మల్లెపూలజడ వేసి, కాళ్లకు పసుపు, పారాణి, బుగ్గను చుక్క, కల్యాణం బొట్టుపెట్టి, కొత్త చీరకట్టించింది. మెల్లిగా చెయ్యి పట్టుకు గౌరీపూజకు తీసుకెడ్తూ 'అమ్మా! కమలా! నాకోసమైనా ఈ ఒక్కరోజూ ఎదిరించక పీటలమీద కూర్చుని చెప్పినట్లు వినుతల్లీ! అని బ్రతిమాలుతూన్నట్లు మెల్లిగా చెప్పింది సీతమ్మ.

'నీ మాట నేనెప్పుడు కాదన్నాను? నీ యిష్టప్రకారమే చేస్తా! సరేనా?' అందిగా రంగా కమల.

పెండ్లిపందిట్లో, ఆ ఎలక్ట్రిక్ దీపాల మధ్య అమర్చిన కల్యాణవేదికలో వధూవరులిద్దరూ కూర్చుంటే; అల్లరి చేస్తూ, పాటలు పాడ్తూ, ఎగురుతూ, ఎప్పుడూ గంతులు వేసే చిలిపికళ్ల కమల, ఆమూర్తి ప్రక్కన ఎంతోబుద్ధి మతురాలిలా, తలవంచుకు కూర్చుంటే, మూడుముచ్చటైన ఆదంపతులచూచి, సీతారాముల్లా, చిలకాగోరింకల్లా యున్నారని అక్కడివారందరూ మురిసిపోతోంటే ఇంక సీతమ్మ సంతోషం చెప్ప శక్యంకాకుండాఅల్లాగే ఎదురుగా కూర్చుంది. ఆ వధూవరులకు - వేదమంత్ర శాస్త్రయుక్తంగా అగ్నిహోత్రం ముందు మూర్తిచేత మంగళసూత్రధారణచేయించుకుంది కనుల.

కనులను ఆడబిడ్డలు, స్నేహితులు బంధువులు అందరు, చమత్కారమైన హాస్యాలుతో, ప్రశ్నలతో, కబుర్లతో గొల్లున నవ్వించేసేవారు. అయినా కమల ఏమీ కోపగించుకోలేదు. అల్లా అందరూ తన చుట్టూ చేరి విసిగించడంతో కమలకు మనస్సులో ఓ ప్రక్క నుంచి అహంకారం దహించుకుపోతూన్నా సీతమ్మ ఏమంటుందో అని భయము, భక్తి, గౌరవం, కూడా యున్నాయి. సీతమ్మ దగ్గర ఎంతచదువూ, స్వతంత్రం, ప్రేమ యుందో, మళ్ళీ ఆవిడ మాటంటే సుగ్రీవాజ్ఞలా అంతగౌరవంతోనూ పాటిస్తుంది కమల.

ఆ మర్నాడు రాత్రికి మల్లెపూల జడనుకట్టి మైలు దూరంవరకూ సువాసనా పరిమళంతో మత్తెక్క అత్తరును, సెంటుతో ముంచెత్తించి, లేతకనకాంబరంరంగు పట్టుచీర, నీలజాకట్టు కట్టుకున్న కమలను, నునుసిగ్గు దొంతరలతో నేను గదిలోకిపోను అని సీతమ్మ దగ్గర చిన్నపిల్లిలా గారంచేస్తోంటే మెల్లగా గదిలోకి పంపించింది.

ఎంత పెద్ద విద్యావతి అయినా, ఉద్యోగంచేస్తోన్నదైనా, ఒక మగవానితో గదిలోకి పంపించేసరికి కమలకి గుండె దడదడలాడింది.అయినా ధైర్యం చిక్కబట్టుకుని గదిలో కమల అమాయిక ముగ్ధవలె తలవంచుకుని మంచానికి ప్రకగా నిల్చుంది.

'కమలా! నాతో అన్ని విధాలా సమానమైన నీవు నాకు భార్యగా దొరకడంచేత నేను చాలా అదృష్టవంతుణ్ణి సుమా' అని భర్త చెయ్యిపట్టుకు దగ్గరకు చేరదీసుకోవడంతో, అందరి ఆడవాళ్లవలె, కుటుంబఅవకాశాలకు గృహిణిలై భర్తతో సమాన భాగస్వామినిగా

ఆదర్శనీయదాంపత్యం గడిపేందుకు హక్కు కల్గిందని ఆనందంగా ఆతని దగ్గరచేరింది కమల.

'కమలా! మన ఉభయులుమూ కాలేజీలో మన్నల మర్యాదలు జరుపుకొన్నాం, సంసారంలో మాత్రం ఒకర నొకరం అర్థంచేసుకుని ఆదర్శభావాలతో అన్యోన్యంగా సంసారజీవితం సాగిద్దాం-'అని చెప్తూ.........కమలను భర్త తన దగ్గరకు తీసుకున్నాడు.

ఇంతటి విశాల భావాలుగల భర్త తనకు లభించడం తన పూర్వజన్మ సుకృతముని పొంగిపొర్లే, ఆనందంతో 'నేను చాలా అదృష్టవంతురాల్ని, అందుకే సీతమ్మ గార్కి మీరంతగా నచ్చారు, అంటూ భర్తను ఆనందతన్మయత్వంతో ఇద్దరూ ఒకటయ్యారు.

నూతన దంపతులైనా వారంకంటే ఎక్కువశలవు లేకపోవడంచేత వెంటనే వెళ్లిపోవల్సివచ్చింది. సీత మ్మను కూడా తమతో రమ్మని ఎన్నోవిధాల చెప్పారు. కాని క్రొత్త దంపతులు కొన్నాళ్లయినా ఒంటరిగా యుండక నేనెందుకు ఇప్పట్లో రాను - ఎవరైనా పిల్లా పాపా పుట్టాక ఎల్లాగూ తప్పదు అంది సీతమ్మ.

బండెక్కేముందు కూడా ఇద్దరూ సీతమ్మకు నమస్క రించి శలవు తీసుకున్నారు. పిల్లలతో సిరిసంపదంతో వెయ్యేళ్ళు వర్ధిల్లమని మనసారా దీవించి పంపించిం దాదంపతుల్ని.

సంక్రాంతి శలవులకొచ్చి వెళ్లాక్కుంది కమల వెళ్ళే ముందు మూర్తికూడా వచ్చి నాల్గురోజులు ఉండి. పండగల్లో వాళ్ళిద్దరూ తనింట్లోనే గడిపి, తనదగ్గర నుంచే గుంటూరు వెళ్ళిపోయారు. వెళ్ళిన నెలవరకూ వారానికి రెండు జాబులు వ్రాస్తూండేది కమల తర్వాత సడెన్‌గా వ్రాయడం మానేసింది. దాంతో తనకు బెంగపెట్టుకుని ఇప్పటికి మంచము పట్టేంతవరకూ వచ్చింది. పోనీ కమల తనని గురించి నిర్లక్ష్యంగా పట్టించుకోకుండా తిరిగేరకమా అంటే? తనకి జ్వరం వస్తే తగ్గేవరకు కమల అన్నం కూడా సర్గిగా తినక బెంగపెట్టుకుపోయేది. తనులంఖణాలు చేస్తే కమల కూడా పస్తువున్నట్లే. పెళ్లి - రాత్రింబగళ్ళు విసుగు అనేదిలేక, అసహ్యించుకోకుండా పగలూ రాత్రి తనకు సేవ చెయ్యలేదూ? కన్నకూతురు కూడా అల్లాచెయ్యదే! అంత ప్రేమించే కమల అయిదు నెలలైనా ఈత్తరం వ్రాయలేదంటే ఏమనుకోవాలి? పోనీ కమల అశ్రద్ధ చేసినా ఆమె భర్త మూర్తికి తెలీదా? కమలకంటే తన కింక ముఖ్యులు, ఆత్మీయులు మరెవ్వరూ లేరని తెల్సు

♦

రాజలక్ష్మీవారి

పౌరాణిక చిత్రం

''వీరాభిమన్యు'' లో

నాయకీ, నాయకులు.

♦



ఆతనికి, తనకు కమలంటే నా పంచప్రాణాలకంటే ఎక్కువ ఇష్టమని తెల్సు-అల్లా అన్నీ తెల్సిన మూర్తి కూడా ఒక్క కార్డుకూడా వ్రాయకపోతే తనకెంత కష్టంగాయుంటుంది ? పోనీ వాళ్ళిద్దరూ అన్యోన్యను రాగంతో సుఖంగానే యుండొచ్చు-కాని వారి క్షేమం కోసం తను దేవులాడుతోంది. కాని వాళ్ళకి తను గుర్తుంటుందా? తనైతే ఎన్ని ఉత్తరాలు వ్రాయించాలో అన్నీ వ్రాయించింది. ఇంక ఇంతే! గుండె నిబ్బరం చేసుకు భగవధ్యానం చేసుకుంటూండాలే కాని, కాలుతో తన్ని నా చూరు పట్టుకు వ్రేలాడినట్లు, వాళ్ళ జాడ, క్షేమం, జాబు తెలీనివ్వకుండా వాళ్ళు గడుపుకొంటూంటే నేనెందుకింత తాపత్ర్యయపడ్డ? ఏదో మధ్యలో నేత్రానందంగా వచ్చింది పెంచాను పెద్దచేసాను విద్యాబుద్ధులు చెప్పించా-తన భర్తతో తాను వెళ్ళిపోయింది, నేను మళ్లీ మామూలుగా మిగిలా - ఇంతే నాకు-అనుకొంటూ లేచి మనోభారంతో అన్నం వండుకు ఊరగాయ వేసుకు తినివచ్చి మళ్లీ సావిట్లో పడక కుర్చీలో పడుకుని కమలను గురించే దీర్ఘంగా ఆలోచించుకొంటోంది. మర్చిపోదామని ఎంత ప్రయత్నించినా పదేపదే కమలే గుర్తొస్తోంది తనకి - అల్లా కళ్లంటనీళ్ళు అప్రయత్నంగా కారిపోతున్నాయి. సితమ్మ వాలు గడియారం రెండు గంటలు కొట్టింది మధ్యాంహ్నం.

సరిగ్గా అదే సమయాన వీధిలో జట్కా ఆగింది ఎవరొచ్చారా అని సీతమ్మ తలుపుతీసింది. కమల గుమ్మంలోకి వస్తోంది. మూర్తి జట్కావానికి పైకం ఇవ్వడానికి పర్సు తీస్తున్నాడు. జట్కా ఆసామీ పెట్టె, బెడ్డింగు లోపలికి తెస్తున్నాడు. సీతమ్మ గభీమని కమలని దగ్గరగా తీసుకు ఆనందాశ్రువులతో కమల తల నిమురుతూ' వచ్చావా తల్లీ! ఖులాసాగా వున్నావా అమ్మా! ఒంట్లో ఆరోగ్యం బాగుంటోందా?' అంటూ కళ్ల కరువుతీరా చూస్తోంది తన కమలని, ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. మునుపటి కంటె పుష్టిగా. నిగనిగ లాడ్తూ అందంగా కన్పిస్తోంది. కమలని ఆపాదమస్తకం ఓసారి చూచి, దిష్టి తగుల్తుందేమోనని కళ్ళు మరల్చుకుంది సీతమ్మ. ఆగాలి నీళ్ళు పడడంచేత గాబోలు కమల చాలా బాగుందని మనస్సులో సంతోషించింది ఆవిడ.

'నాయనా! మీ రిద్దరూ ఆరోగ్యంగా సుఖంగా యుంటున్నారా?' అని మూర్తిని కూడా అడిగింది.

ఆ దంపతు లిద్దరూ కూడా ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూచుకుని చిన్న నవ్వు నవ్వుకొంటూ, ఊ! అన్నారు కాఫీ పెడ్తానని సీతమ్మ వెళ్లబోతూవుంటే త్రాగి వచ్చాం వద్దు' అని కమల చెప్పింది. (సశేషం)

---

కాపురుషులు విచలితులౌతారు. సాహసికులు ఆపదలను జయిస్తారు.

—రాణి ఎలిజబెత్.

వ్యవసాయం ఉత్తమం.
వ్యాపారం మధ్యమం.
చాకిరీ నికృష్టం.
అడుక్కోవడం అధమాధమం.

—లోకోక్తి.

కోపగించడంలో విలంబనం చేసేవాడు మహా జ్ఞానసంపన్నుడు. తొందరపడేవాడు మూర్ఖోపాసకుడు.

బైబిల్ లోకోక్తి 4-729

క్రోధం మానవుడిని పశువుగా మారుస్తుంది. పతితుడిగా చేస్తుంది.


—కె. బి. నారాయణ్.

ఇతరులను తెలుసుకొన్నవాడు చదువరి, తనను తాను తెలుసుకొన్నవాడు జ్ఞాని.

—లావోజే.

గొప్ప పరిణామాలకు కారణభూతాలైన సంఘటనలు బహుశా నిరర్థక పరిస్థితులనుండి ఉత్పన్నమౌతుంటాయి.

—విలీ.



# మమకారం

శ్రీమతి పతానేని శ్రీశైలభ్రమరాంభ.

(గతసంచిక తరువాయి)

'శ్రీతమ్మగారూ! అదుగో మీ కమలను జాగ్రత్తగా తీసుకొచ్చి మీకు ఒప్పగిస్తున్నా. ఇంక ఆమెకీ నాకూ ఏమీ సంబంధంలేదు. తనిష్టమొచ్చినచోట యుండొచ్చు. నాత్రోవను నే వెడ్తా' అంటూ తాపీగా చెప్పాడు మూర్తి.

'అబ్బో! మహా బెదిరిస్తున్నారు? నా బ్రతుకు నేను బ్రతగ్గల్ను-బ్రతకడం చేతకాని దద్దమ్మనైతే బహుశా భయపడవొచ్చుగాని నాకేం ఫరవాలేదు. అంది ధీమాగా కమల.


'ఆలుమగల కజ్జాలు హద్దులు మీరకుండా ఆర్పేసుకోవాలే కాని చిన్న పిల్లల్లా ఏమిటిది?' అంది ఇదేమైనా పెద్దతగవు అవుతుందేమో నని భయంతో సీతమ్మ.

'ఏమండోయ్ సీతమ్మగారూ! మీ కమల బాగా చదువుకున్నదనీ, మర్యాదస్తురాలనీ, బుద్ధిగా యుంటుందనీ అభిప్రాయపడి పెళ్ళాడి మోసపోయా! తన చదువు, తన పదవి, తన హోదా మర్చిపోయి ఇల్లా చేస్తుందనినెప్పుడూ అనుకోలేదు. కాలేజీ స్టూడెంట్సు అంతమందిలో తిరగాల్సిన టీచరైయుండి, ఒకరికి బుద్ధి చెప్పడానికి బదులు తనే ఇంత అవివేకంగా ప్రవర్తిస్తుందనుకో లేదు. ఇంక తను నాదగ్గర ఉండడానికి కూడా తగదు.' అన్నాడు సీతమ్మ మాటను వమ్ముచేస్తూ మూర్తి.

'నాయనా! మా కమల ఎప్పుడూ ఎవ్వరిచేతా పల్లెత్తుమాట అనిపించుకు ఎరుగదు. కాలేజీలో చదువుకునేప్పుడు కూడా ఎంతో గౌరవంగానే నెట్టుకొచ్చింది కాని వ్రేలెట్టి చూపించుకోలేదు. అల్లాంటి రత్నంలాంటి పిల్లను నువ్వే తప్పుగా అర్థం చేసుకుని యుండొచ్చు. కొంచెం నిదానించి గ్రహించుకో నాయనా!' అంటూ అడ్డు చెప్పింది సీతమ్మ.

'మీరెంత చెప్పినప్పటికీ ఇంకేమీ ప్రయోజనం లేదండీ! అయ్యోయ్యో! ఊరూ వాడా అందరికీ తెల్సిపోయిందే! కాలేజీలో ప్యూన్ మొదలు ప్రిన్సిపాల్ దాకా నన్ను పరిహాసాలు చేస్తూంటే తలెత్తుకోలేకపోతున్నానే? ఇంత మందికి తెల్సినా కూడా నేను ఏమీ అనకుండా నోరు మూసుకు ఇంకా అట్టేపెట్టుకొంటూరా?' అని 'దీని కేమంటారు' అన్నట్లు ధీమాగా చూచాడు సీతమ్మ ముఖంలోకి అతడు.

'మిమ్మల్ని అంతా పరిహాసిస్తున్నారనే ఐడియాతో నన్ను మీరు వదిలిపెట్టినా, నేనే మీఫీలవను. మీరు చాలా మంచివారే కావచ్చు. నాదే పూర్తిగా తప్ప



రాజలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి "వీరాభిమన్యు"లో ఒక దృశ్యం.

నడం మాత్రం సబబుకాదని గుర్తుంచుకోండి' అంది కమల ఆతని మాటలు పూర్తి కాకుండానే.

'నువ్వు పెరిగిన వాతావరణం అల్లాంటిది. స్త్రీ సహజమైన నీబుద్ధి నువ్వు పోనిచ్చుకున్నావు కాదు. ఇల్లాంటి దుర్గుణం ఆడజాతికందరికీ ఉంటుంది. నువ్వెంతచదివినా, సంస్కారంయున్నా, నిన్ను నేనెంత అందలమెక్కించి గౌరవించినా, నీ స్వభావం నువ్వుపోగొట్టుకో లేకపోయావు. ఇంక నువ్వు నాకక్కర్లేదు.' అన్నాడు మూర్తి ఇంక తన మాటేనెగ్గిందన్నధీమాతో.

'ప్రజ్ఞకి పెళ్ళాడా; కూడెట్టడం కులాన్నే లేదన్నట్లు' ఎప్పుడు కొంచెం తమకి చిక్కొస్తే అప్పుడే ఆలిని అమ్మగారింట్లో దిగబెట్టడం మగజాతికి సహజలక్షణమేగా-కష్టాలు గడిచి రాజ్యంలో సుఖించే సీతా మహాసాధ్వినే కనీసం విశ్వాసమైనా చూపించకుండా ఆ నాటి రాముడే అడవికి పంపించి మగజాతిలో యుండే పిరికితనాన్ని చూపించాడు.

ఇంక ఈనాడు సామాన్యమైన మీలాంటివాళ్లు అదే మచ్చుగా ఆచరించారంటే ఆశ్చర్యమేముంటుంది! 'అసలు నే చేసిన తప్పేమిటో నిరూపించండి చూద్దాం' అంటూ ఆతని మాటను కాదనడమేకాకుండా ఎదురు సవాల్ చేసింది కమల.

ఈ తగువులాట చిలికి చిలికి గాలివానలా అవుతోంటే, సీతమ్మ మనస్సులో ఖంగారెక్కువై, ఆందోళనపడ్తూ మూర్తి దగ్గరగావచ్చి 'నాయనా! మానవులైనవారందరూ ఏదో ఒక తప్పు అనేది యుండకుండా యుండదు. ఒక్కొక్కప్పుడు కారణాలు కల్సిరావడంతో మంచికూడా చెడుగానే భావించుకొని అపోహపడ్తూంటారు. ఎంతటి వివేకవంతులకైనా పొరబాట్లనేవి రాకపోవు.' నాయనా! కమల చిన్నది కావడంచేత ఆమె లోపాన్ని క్షమించే భారం నీదే నాయనా! అంటూ వినయవిధేయతగా భయపడ్తూ చెప్పింది.

'నాకు తెలుసు మీరేదో కల్లబొల్లి మాటలు చెప్పి కమలను మళ్లీ నాకంట కట్టారని - తనని నేను గారాబంగా చూచి, గౌరవస్థానమిచ్చి, తన ఇష్టానికి నేనెన్నడూ అడ్డం చెప్పకుండా యున్నందుకు తగినశాస్తి చేసింది నాకు - ఆడదాన్ని నమ్మడం నాదే బుద్ధి తక్కువని ఇప్పటికి పూర్తిగా తెల్సివచ్చింది. ఇంక తను నాకక్కర్లేదు. నే వెళ్ళిపోతున్నా' అంటూ చాలా సీరియస్‌గా చెప్పేశాడు మూర్తి.

'మీకోసం దేవులాడేవాళ్లెవరూలేరు. మీరొక్కరు దగ్గరలేనంతమాత్రాన్న నేనేం జీవించలేకపోను. మీరు వెళ్లడానికి నా అభ్యంతరమేమీ లేదు. వెళ్ళిపోవచ్చు' అంటూ నిర్భయంగా చెప్పింది కమల.

సీతమ్మ వచ్చే కన్నీటిని బలవంతాన్న ఆపుకొంటూ 'అమ్మా కమలా! నువ్వు చాలా తెలివైనదానివి. ధైర్యమున్నదానివే. ఆత్మాభిమానం, నీ నరాల్లో నాటుకుపోయింది. నేను బ్రతకలేకపోనసే ధీమాతో, కట్టుకున్న భర్తను తృణీకరించడం నీకు తగదు కమలా!



ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి

''ఇల్లాలు'లో''

కొత్త నటుడు

కె. వి. నాగేశ్వరరావు

గీతాంజలి.

మగడు వదిలిన మగువకి ఎంత తెల్వితేటలున్నా, ఎంత మంచిగా ప్రవర్తించినా ఆమెకు విలువ ఇవ్వదీలోకం. నీ భర్తకంటే అన్నివిధాలా తగ్గించుకునేయుండాలి కాని ఇల్లా తెగతెంపులు చేసుకోవడం నీకు శ్రేయస్కరంకాదు. అసలు మీరిద్దరూ ఎన్నాళ్ళనుంచో గొడవలుపడ్తూన్నట్టున్నారు. తప్పు కమలా, నేరం నీదేనని ఒప్పుకో. పెద్దదాన్ని నేనెందుకు చెప్పానో విను. తెగిపోయిన తీగ ఇంక అతుక్కోదు. ఏదో సుఖంగా యుంటున్నారనుకొన్నానేకాని ఇలా అవివేకంగా కట్టుకున్న భర్తను వదిలిపెట్టేసేస్థితికి వచ్చావనుకోలేదు......ఎన్నోవిధాల బోధించి చెప్పింది కమలకి సీతమ్మ.

తన అనుభవాల్ని, అభిప్రాయాలని, లోకంలోని మంచి చెడ్డల్ని రకరకాలుగా బోధించి సీతమ్మ ఎన్నివిధాల చెప్పినాకాని కమల ఈషన్మాత్రం లెఖ్ఖచెయ్యకుండా 'నువ్వెన్ని చెప్పినాసరేనమ్మా! ఒకరికి అణిగిమణిగి వుండడం నాకు చేతకాదు. అన్నింటికీ తప్పు నాదే అంటే నేను ఒప్పుకున్నేవాన్నికాదు. ఆరునెలల వరకూ రాకపోయినాసరే హాయిగా యుండగలను. ఎక్కడైనా ఎద్దునడిగి గంతలు కడ్తారుటమ్మా. పెళ్లాన్ని వదిలేసే పెద్దమనిషి ఒప్పించిమరీ ఒదుల్తారా ఏమిటి ఎక్కడైనా? ఇంక తనకీ నాకూ ఎల్లాంటి సంబంధం అక్కర్లేదు అంది కమల కొంచెంకూడా తడుముకోకుండా.

వీరిద్దరి తగువుల ఫలితం ఆపర్యవసానం ఎటువంటి విషమకష్టపరిణామాలకి దారితీస్తుందో, కమల జీవితం ఏమైపోతుందోననే భయంతో బాధతో, కన్నీటితో నాయనా! మూర్తీ! నువ్వు ప్రాజ్ఞుడవనీ, వివేకవంతుడవనీ, దూరదృష్టియున్నవాడవు అనీ అనుకున్నానే కాని......[illegible] కమల ఏం చేసింది? ఎందుకు వదిలేస్తున్నావు? [illegible] చెప్పు? ఎవరివల్ల తప్పున్నా సరే దండి[illegible] నాకు. ఊ! చెప్పు, ఏం చెడ్డ పని చేసిందో పూర్తిగా చెప్పు?' అంటూ రెట్టించిన స్వరంతో అడిగింది సీతమ్మ.

'కమల చేసిన అప్రతిష్ట నేరాన్ని తెల్పుకునే ఆ మాట నా నోటితో చెప్పలేక చివరికి ఉత్తరం వ్రాయడంకూడా మానేశా. తనకి నా దగ్గర యుండడం యిష్టంలేదట. ఇష్టలేని ఇల్లాల్ని నేనేంచేసుకుంటా అందుకే నాత్రోవని నే పోతున్నా.

ఇంక యీ దంపతులకు పొత్తుకుదరడం కలలోవార్తలా కన్పించేసరికి గుండెలు బ్రద్దలయ్యేటంత దుఃఖం వచ్చి, కట్టలు తెంచుకుని పారేనదిలా సీతమ్మ కళ్ళంట, నీళ్లు ప్రవహిస్తుంటే, కమలదీ మూర్తిదీ ఇద్దరి చేతుల్లూ పట్టుకుని 'నా కోసమనేనా మీ రిద్దరూ కలతలు కలహాలూలేకుండా అన్యోన్యంగా యుండండి నాయనా. ఏదో బిడ్డా పాపలతోటీ సుఖంగా యుండడండి! కమలా! పిల్లల తల్లివై హాయిగా సుఖపడ్డానికి బదులు ఇల్లాంటిపంతాలు మంచిదేనా వెర్రితల్లీ' అంటూ దీనంగా వారిద్దరికేసీ చూస్తూ చెప్పింది సీతమ్మ.

'ఆ! ఆ! అదే అదే!! మీ కమల చేసిన నేరం. మీరు చెప్పిందే. పంతంపట్టి ఇంకోనాల్గు నెలల్లో పాలిస్తుండట పాపకి—

(సశేషం)



జి. ఏ. టి. వారి

చక్కని సాంఘిక చిత్రం

''విశాలహృదయాలు''లో

అభినేత్రి కృష్ణకుమారి

శ్రీ ఎన్. టి. రామారావు.